# బర్ల మధును గెలిపించే బాధ్యత మీది
# కోటగిరిని అభివృద్ధి చేసే బాధ్యత మాది




- అధికార పార్టీ నాయకుడు గెలిస్తే గ్రామంలో అభివృద్ధి జరుగుతుంది
- ఫుట్ బాల్ గుర్తుకు ఓటేసి బర్ల మధుకర్ ను భారీ మెజారిటీతో గెలిపించండి
- మాజీ డిసిసిబి చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి

**కోటగిరి,దీక్షప్రభ:** కోటగిరి లో సర్పంచ్ గా బర్ల మధుకర్ను గెలిపించే బాధ్యత కోటగిరి ప్రజలదని కోటగిరి గ్రామాన్ని అభివృద్ధి చేసే బాధ్యత నాది అని ఉమ్మడి నిజామాబాద్ జిల్లాల మాజీ డిసిసిబి చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి అన్నారు. శనివారము కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి బర్ల మధుకర్ కు మద్దతుగా ఆయన కోటగిరి గ్రామంలో ప్రచారం నిర్వహించారు. గ్రామంలోని ప్రధాన కూడళ్ల గుండా ర్యాలీ నిర్వహించిన అనంతరం మాట్లాడారు. ప్రజలు సర్పంచ్ ఎన్నికల్లో అధికార పార్టీ అభ్యర్థి బర్ల మధుకర్ ని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ప్రతిపక్ష పార్టీల మాట వింటే మోసపోతామని చెప్పారు. ప్రతిపక్ష పార్టీల నాయకుల మాటలు నమ్మకుండా ప్రజలందరూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అయిన బర్ల మధుకర్ గుర్తు అయిన ఫుట్ బాల్ గుర్తుకు ఓటేసి ఆయనను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. బర్ల మధుకర్ కోసం తమ నామినేషన్లు వెనక్కి తీసుకున్న మాజీ సర్పంచ్ పత్తి లక్ష్మణ్, మైనార్టీ నాయకుడు జుబేర్, మిగతా 20 మంది యువకులకు ధన్యవాదాలు తెలిపారు. నామినేషన్లు వెనక్కి తీసుకున్న వారందరి సహకారంతో వర్ల మధు గెలుపు రికార్డ్ స్థాయిలో ఉంటుందని అన్నారు.గతసారి ఓడిపోయిన అనంతరం బర్ల మధుకర్ ఏడేళ్లుగా ప్రజల మధ్యలో ఉంటూ ప్రజలకు నిత్యం సేవ చేస్తున్నారని చెప్పారు. బర్ల మధుకర్ లాంటి సేవకుడిని ప్రజలు ఆదరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్ చైర్మన్ కాసుల బాలరాజు, కోటగిరి విండో చైర్మన్ కూచి సిద్దు, మాజీ ఎంపీటీసీ కొట్టం మనోహర్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు షాహిద్, సిపిఐ జిల్లా కార్యదర్శి సుధాకర్, బాన్సువాడ నియోజకవర్గ సిపిఐ పార్టీ ఇంచార్జ్ దుబాస్ రాములు, నల్ల గంగాధర్, మైనారిటీ యూత్ లీడర్ జుబేర్, జమీర్, మాజీ సర్పంచ్ గంగారం, తదితరులు పాల్గొన్నారు.




## సేవ చేసేవారికి అవకాశం ఇవ్వండి
### ఎత్తోండ గ్రామ సర్పంచ్ అభ్యర్థి శ్వేతా సూర్యకాంత్

**కోటగిరి,దీక్షప్రభ :** ప్రజలకు అందుబాటులో ఉంటూ నిత్యం ప్రజాసేవ చేసే వారికి ప్రజలు సర్పంచ్ గా అవకాశం ఇవ్వాలని ఎత్తుండా గ్రామ సర్పంచ్ అభ్యర్థి శ్వేతా సూర్యకాంత్ ప్రజలను కోరారు. ఎత్తొండ గ్రామంలో ఆమె శనివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వినూత్న రీతిలో ఎన్నికల ప్రచారం నిర్వహించిన ఆమె ఆటో నడుపుతూ ఆటో డ్రైవర్లు తమకు అండగా నిలవాలని కోరారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... గత పదేళ్లుగా సూర్యకాంత్ గ్రామ ప్రజల సేవలో ఉన్నారని చెప్పారు. అవసరం వచ్చిన ప్రతివారికి అండగా ఉండి ఆదుకున్నారని గుర్తు చేశారు. నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం భారం కావద్దని ఉద్దేశంతో షేర్ వాల్ టెక్నాలజీతో ప్రభుత్వం ఇచ్చే ఐదు లక్షల్లోనే ఇండ్ల నిర్మాణం పూర్తయ్యేలా కృషి చేశారని చెప్పారు. తమకు అవకాశం ఇస్తే ఎత్తోండ గ్రామ ప్రజలకు మరింత సేవ చేసేందుకు సిద్ధంగా ఉన్నామని అన్నారు. ప్రజలందరూ ఆశీర్వదించి బ్యాట్ గుర్తుపై ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.

## భగత్ సింగ్ & భీమ్ ఆశయ సాధనకై ఉద్యమిద్దాం

**నందికొట్కూరు దీక్ష ప్రభ:** దేశ వ్యాప్తంగా విద్యార్థులకు ఉచిత బస్ పాసులు ఇవ్వాలి. అని ఏ ఐ ఫ్ డి స్ జాతీయ కార్యవర్గ సభ్యులు పల్లె మురళి అన్నారు.నూతన ఆంధ్రరాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు సీఎం సిద్దు, దక్క కుమార్ మాట్లాడుతూ,రెండు రోజుల పాటు జరిగిన ఏ ఐ ఫ్ డి స్ ప్రథమ రాష్ట్ర మహాసభలు కర్నూల్ లో జిల్లా కేంద్రంలో డ్రైవర్ అసోసియేషన్ హాల్ లో శనివారం ముగిశాయి.మహాసభ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగాఏ ఐ ఫ్ డి స్ జాతీయ కార్యవర్గ సభ్యులు పల్లె మురళి, రాష్ట్ర విద్యార్థి నిర్మాణం బాధ్యుడు ఎస్కే ఖాదర్ భాష పాల్గొన్నారు. అనంతరం ఆంధ్ర రాష్ట్ర విద్యార్థుల సమస్యల పరిష్కారానికి అఖిలభారత ప్రజాతంత్ర విద్యార్థి సమాఖ్య నూతన డిమాండ్స్ తో ఉద్యమించాలని తీర్మానించడం జరిగింది. ఈ మహాసభల్లో భాగంగా నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఏ ఐ ఫ్ డి స్ రాష్ట్ర అధ్యక్షులుగా సీఎం సిద్దు రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా దక్క కుమార్,రాష్ట్ర కోశాధికారి సిపి నాగేంద్ర, రాష్ట్ర కమిటీ సభ్యులుగా నందు , బి అశోక్ కుమార్, తరుణ్ , మధు, ప్రేమ్ కుమార్ , రాజేష్, వన్ ఏస్ , నిరంజన్లను ఎన్నుకున్నారు.



## సామాజిక సమానత్వం కోసం తన జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడు



- డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్
- వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో
- డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 69వ వర్ధంతి ఘనంగా

**నందికొట్కూరు దీక్ష ప్రభ:** రాష్ట్ర యువజన విభాగ వర్కింగ్ ప్రెసిడెంట్ బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి మరియు నందికొట్కూరు సమన్వయకర్త డాక్టర్.దారా సుధీర్ ఆదేశాల మేరకు నందికొట్కూరు పట్టణములో మిడ్తూర్ రోడ్డు సర్కిల్లో వైఎస్ఆర్సిపి నాయకులు మైనార్టీ రాష్ట్ర కార్యదర్శి జబ్బర్, పట్టణ అధ్యక్షులు మన్సూర్, నందికొట్కూరు నియోజకవర్గం ఎస్సీ సెల్ అధ్యక్షుడు మార్కెట్ రాజు ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. వారు మాట్లాడుతూ,డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విద్య కోసం ఎన్నో కష్టాలు పడి, ఉన్నత చదువులు చదివి, దేశానికి రాజ్యాంగ పితామహుడిగా నిలిచారు అని అన్నారు.విద్య, ఉన్నత చదువులు పట్టుదలతో ఎన్నో అడ్డంకులను అధిగమించి, ఉన్నత విద్యను అభ్యసించారు అని అన్నారు.రాజకీయ, సామాజికపోరాటం, భారతదేశంలో కుల నిర్మూలన, సామాజిక సమానత్వం కోసం తన జీవితాన్ని అంకితం చేశారు. అణగారిన వర్గాల హక్కుల కోసం నిరంతరం పోరాడారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు పి నాగిరెడ్డి, మైనార్టీరాష్ట్ర కార్యదర్శి జబ్బర్, పట్టణ అధ్యక్షులు మన్సూర్, నందికొట్కూరు నియోజవర్గం ఎస్సీ సెల్ అధ్యక్షుడు మార్కెట్ రాజు, చరణ్,బి రవి, ల్యాబ్ రవి, అంజి,నాగరాజు, వెంకటేశ్వర్లు భాష, నాయక్,కేశవ్, మధుసూదన్ రెడ్డి, కిషోర్,బాండ్ శీను,శంకర్, శివారెడ్డి,అజ్మల్ బేగ్ మాధురి, రంగారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



## అవకాశం ఇవ్వండి.. అభివృద్ధి చేసి చూపిస్తాం
### ఎత్తోండ సర్పంచ్ అభ్యర్థి స్రవంతి శ్రీనివాస్

**కోటగిరి,దీక్షప్రభ:** గ్రామ ప్రజలు ఈసారి సర్పంచ్ గా తనను గెలిపిస్తే గ్రామాన్ని అభివృద్ధి చేస్తానని ఎత్తోండ గ్రామ సర్పంచ్ అభ్యర్థి స్రవంతి శ్రీనివాస్ పేర్కొన్నారు. శనివారము ఆమె గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడుతూ.... గ్రామ ప్రజలందరూ తమను ఆదరించాలని కోరారు. గతసారి కూడా తమ కుటుంబం నుండి సర్పంచిగా పోటీ చేసి ఓడిపోయామని ఈసారి ప్రజలు అవకాశం ఇస్తే గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని అన్నారు. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజాసేవ చేసుకునేందుకు ప్రజలందరూ తనకు కేటాయించిన కత్తెర గుర్తుకు ఓటేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.

## బాల్య వివాహాలు ఒక సాంఘిక దురాచారం




- చిన్న వయసులో బాల్యవివాహాలు చేస్తే కఠిన చర్యలు
- సిడిపిఓ మంగవల్లి, సూపర్వైజర్ అనురాధ

**నందికొట్కూరు దీక్ష ప్రభ:** నందికొట్కూరు నియోజవర్గం జూపాడు బంగ్లా మండలం లోని కస్తూర్బా బాలికల స్కూల్లో సిడిపిఓ మంగవల్లి, సూపర్వైజర్ అనురాధ వారు మాట్లాడుతూ, బాల్య వివాహరహిత ఆంధ్ర ప్రదేశ్ బాల్య వివాహాలు ఒక సాంఘిక దురాచారం మరియు నేరం బాల్య వివాహాలు బాలికల విద్యా రక్షణ ఆరోగ్యం మరియు అభివృద్ధికి ఆటంకమే కాకుండా వారి కళలను సహకారం చేసుకునే అవకాశాలను దూరం చేస్తుంది ఎక్కడ బాల్యవివాహాలు జరగకుండా చిన్న వయసులోనే వారి కళలను దూరం చేయడానికి ప్రయత్నిస్తున్న ప్రతి ఒక్కరిని చట్టం కఠినమైన శిక్షలు విధిస్తుందని బాలికలకు బాల్య వివాహల పట్ల అవగాహన కల్పించారు.

